# మనం విశాఖపట్నం



అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

మంగళవారం । 5 । నవంబర్ । 2024 పేజీలు: 6


"మనం" ఎఫెక్ట్

## "మురుగనీటితో ఇబ్బందులు" కథనానికి స్పందించిన జీవీఎంసీ

ఆరో వార్డులో క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు

నిర్లక్ష్యాన్ని పరిశీలించిన జోన్- 2 ఏఎంహెచ్వో కిషోర్

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కళాశాలకు జరిమానా

2





## విశాఖలో 'కూల్ జోన్' అధినేత ఆత్మహత్య

బెజవాడ వ్యాపారిపై చర్యలు చేపట్టాలంటూ సెల్ఫీ వీడియోలో డిప్యూటీ సీఎం పవన్‌కు వినతి

విశాఖ క్రైమ్ బ్యూరో, మనం న్యూస్ నవంబర్ 4: విశాఖ నగరంలోని 'కూల్‌జోన్' అధినేత కోవూరు గణేష్ (39) ఓ సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. తనను బెజవాడకు చెందిన బడా వ్యాపారి అన్ని విధాలా ఇబ్బందులు పెట్టారని, ఆయన ఆస్తులు, ట్యాక్సులపై మీరైనా దృష్టి సారించాలంటూ సోదాహరణంగా వివరిస్తూ తనువు చాలించారు. తాను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వీరాభిమానినంటూ వీడియోలో అన్ని వివరాల్ని పేర్కొంటూ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లా పాలకొండకు చెందిన గణేష్‌కు ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల్లో 14షాపులు ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలున్నాయి. విశాఖలోని డైమండ్ పార్క్ సమీపంలో ప్రధాన ..మిగతా 2లో

నవంబర్ 8న పోర్టు ఎఓబి వద్ద జరగబోయే మహాధర్నాను

# జయప్రదం చేయండి

## విశాఖ పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాలు ఐక్య వేదిక



విశాఖపట్నం, నవంబర్ 4 మనం న్యూస్: ఈనెల 8న ఉదయం 10గంటలకు పోర్టు ఎఓబి వద్ద జరిగబోయే మహాధర్నాలో పెద్ద ఎత్తున పోర్ట్ అండ్ డాక్ ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు, క్యాజువల్ వర్కర్లు, పూల్ కార్మికులందరూ పాల్గొనాలని విశాఖ పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాలు ఐక్య వేదిక పిలుపునిచ్చింది. కెమెరాకు విశాఖ పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జగదాంబ సెంటర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది.

పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్‌ను సాలిగ్రాంపురంలో 1984వ సంవత్సరంలో 150 పడకల సామర్థ్యంతో నిర్మించారు. పోర్టు డాక్ అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులలకు, రిటైర్ అయిన కార్మికులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, పూల్ కళాశీలకు, సిహెచ్‌డి క్యాజువల్ కార్మికులకు మరియు సిఐఎస్ఎఫ్ ఉద్యోగులు వారి వారి కుటుంబ సభ్యులకు దశాబ్దాల తరబడి 40వేల మందికి సేవలందిస్తున్నది. అటువంటి మన పోర్టు హాస్పిటల్‌ను పిపిపి పద్ధతిలో "మల్టీ డిసిప్లైనరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్"గా 300పడకల నిర్మాణం కొరకు ప్రైవేట్‌వారికి ఇచ్చుటకు పోర్టులో వున్న యూనియన్స్ అన్నీ వ్యతిరేకించినా కేంద్ర ప్రభుత్వం, పోర్టు యాజమాన్యం ఏకపక్షంగా నవంబరు 8న టెండరు ఓపెన్ చేస్తున్నారు. ఈ చర్య 40 వేల మంది ఆరోగ్య భద్రతను ప్రైవేట్ చేతుల్లో పెట్టడమే. ఇదే జరిగితే ..మిగతా 2లో

గ్రామాలకు అత్యవసరమైన ఐదు అంశాలపై

# దృష్టి సారించండి

## జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, నవంబర్ 04 మనం న్యూస్: గ్రామాలలో ప్రజలకు నిత్యావసరాలైన త్రాగు నీరు, సాగు నీరు, విద్య, వైద్యం, రహదారుల ఏర్పాటుపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సమీక్షలో మంత్రివర్యులు మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు ..మిగతా 2లో



## టోల్ ప్లాజా వద్ద మహిళా అఘోర ప్రత్యక్షం




నక్కపల్లి , నవంబర్ 4 మనం న్యూస్: మండలంలోని వేంపాడు –కాగిత టోల్ ప్లాజా ఒక మహిళ అఘోర కారులో ప్రత్యక్షమవడంతో కొంతసేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది.! ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో పలుచోట్ల ప్రత్యక్షమైన ఈ మహిళ అఘోర ఒక్కసారిగా కారులో ఇక్కడ ప్రత్యక్షమవ్వటం ఆ చుట్టూ ఉన్న వారందరూ చూసేందుకు అక్కడికి చేరుకున్నారు. ముందుగా విజయవాడ నుంచి ..మిగతా 2లో

# టోల్ ప్లాజా వద్ద మహిళా అఘోర ప్రత్యక్షం

మొదటి పేజీ తరువాయి...

తుని మీదుగా విశాఖపట్నం వైపు వెళుతున్న ఆ మహిళా ఘోర టోల్ ప్లాజా వద్ద ఫీజు చెల్లించే విషయంలో ప్రశ్నించగా చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పడంతో ఆ కారును విడిచిపెట్టి అనంతరం టోల్ ప్లాజా వద్ద కారు నిలిపి చేసి టోల్ ప్లాజా యాజమాన్యంతో కొంతసేపు చెల్లించాల్సిన ఫీజు అడిగారన్న విషయంపై నిలదీసేందుకు ఆఫీస్ వద్దకు వెళ్లారు. పరిస్థితి గమనించిన సెక్యూరిటీ గేటు వేయడంతో కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ట్రాఫిక్ ఎక్కువగా నిలిచిపోవడంతో ఇది గమనించిన సీఐ కె. కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు సంఘటనా స్థలానికి చేరుకొని ఆమెతో మాట్లాడి కారులో ఎక్కించి అక్కడి నుంచి పంపించారు. ఈ తరహా యోగులను హిమాలయాలకు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ప్రజలు మాట్లాడుకుంటున్నారు.



## "మనం" ఎఫెక్ట్

# "మురుగనీటితో ఇబ్బందులు" కథనానికి స్పందించిన జీవీఎంసీ

**ఆరో వార్డులో క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు**

**నిర్లక్ష్యాన్ని పరిశీలించిన జోన్- 2 ఏఎంహెచ్వో కిషోర్**

**ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కళాశాలకు జరిమానా**



మధురవాడ నవంబర్ 4 మనం న్యూస్ : జీవీఎంసీ ఆరో వార్డు పరిధి పీఎం పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో ఓ ప్రైవేటు కళాశాల మూలంగా రహదారులన్నీ మురుగునీటి నిల్వలతో అధ్వానంగా ఉన్న వాటిపై మనం దినపత్రికలో సోమవారం "మురుగునీటితో ఇబ్బందులు" అనే శీర్షిక ప్రచురింపబడింది. ఈ కథనానికి జీవీఎంసీ జోన్ -2 అధికారుల నుంచి విశేష స్పందన లభించింది. సోమవారం ఉదయాన్నే జోన్ -2 సహాయక వైద్యాధికారి ఎన్ కిషోర్ స్టేడియం సమీప ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి మురుగునీటి నిలువలను గుర్తించి సిబ్బంది సహాయంతో మురుగునీరును తరలించి పరిసరాలను పరిశుభ్రపరిచారు. అదేవిధంగా ఈ మురుగునీటి నిల్వలకు గల ప్రధాన కారణాలను తెలుసుకొని సమీపంలో ఉన్న కళాశాల ద్వారా ఈ మొరుగునీరు రోడ్ల మీదకు వస్తుందని గ్రహించి స్థానిక కళాశాలకు 20వేల రూపాయలు జరిమానా విధించారు. అంతేకాకుండా ఆ పరిసర ప్రాంతాలలో ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ లేనందున ఇంజనీరింగ్ విభాగానికి సమస్యను దృష్టికి ఏఎంహెచ్వో ఎన్. కిషోర్ తీసుకెళ్లారు. యుద్ధ ప్రతిపాదికన మురికి నీరు నిల్వలను తొలగించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జోన్ టూ శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస రాజు, వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ సీతారాం, వార్డు శానిటేషన్ సెక్రెటరీ, వార్డు వర్కర్స్ సూపర్వైజర్ రెడ్డి పాల్గొన్నారు.

## నవంబర్ 8న పోర్టు ఎఓబి వద్ద జరగబోయే మహాధర్నాను

# జయప్రదం చేయండి

మొదటి పేజీ తరువాయి...

ప్రైవేట్ యాజమాన్యం దయాదాక్షిన్యాలపై ఆధారపడాల్సి వస్తుంది. పోర్టుల్లో పిపిపి/బిఓటి విధానాలు విఫలమయ్యాయని గతంలో స్వయంగా 'కాగ్' (కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్) మొట్టికాయలు వేసిన సంగతి విధితమే. గతంలో కార్మిక సంక్షేమ కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్, కళావాణి ఆడిటోరియం నిర్మిస్తే అది ప్రైవేటుపరం చేయడంతో కార్మికులు వాటి ప్రయోజనాలకు దూరమయ్యారు. పై అనుభవాల దృష్ట్యా ఒకసారి ప్రైవేట్‌చేతుల్లోకి వెళితే తిరిగి పోర్టు చేతుల్లోకి వచ్చే అవకాశం లేదు. ఇప్పుడు హాస్పిటల్‌కి కూడా అదే గతి పడుతుంది. పోర్టు%డ%డాక్ కార్మికులు పెన్షనర్లు, పూల్ మరియు కాజువల్ కార్మిక కుటుంబాలు వైద్యానికి దూరమవుతారు. ప్రారంభంలో బ్రహ్మాండంగా వుంటుందని భ్రమలు కల్పిస్తారు. తరువాత కాలంలో ఇది ఒప్పందంలో లేదు, అది ఒప్పందంలో లేదు, ధరల పెరిగాయి, ఇది వర్తించదు అది వర్తించదు, మీరు డబ్బులు చెల్లిస్తే గాని కుదరదని కరాఖండిగా చెబుతారు. మనపై అదనంగా మోయలేని భారం పడుతుంది. ఆరోగ్యం కోసం ఆస్తులను అమ్ముకోవాల్సి వస్తుంది. మనం నష్టపోకుండా ఇప్పుడే అడ్డుకోవాలి.

ఉద్యోగులు మరియు కార్మికులు పొందే వైద్యాన్ని కూడా లాభనష్టాలు బేరీజు వేయడం దుర్మార్గం. 'మెరుగైన వైద్యం అందించడం యాజమాన్యం బాధ్యత–పొందడం ఉద్యోగ, కార్మికుల హక్కు'. పోర్టు హాస్పిటల్ విషయమై ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు అన్ని ఫెడరేషన్ల అభిప్రాయాలు తీసుకొని ముందుకు వెళ్తామని గతంలో హామీ ఇచ్చిన విపిఏ మాట తప్పింది. పోర్టులోనున్న కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా పోర్టు హాస్పటల్‌ను ప్రైవేటీకరించొద్దని స్పష్టంగా చెప్పాయి. ఏపీ హైకోర్టు కూడా హాస్పిటల్ విషయమై కార్మిక సంఘాల అభిప్రాయాలను తీసుకోవాలని చెప్పింది. కార్మికులు, కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా గోల్డెన్ జూబ్లీ హాస్పటల్ ప్రైవేటుకు ఇవ్వడానికి యాజమాన్యం మరియు ప్రభుత్వం ముందుకెళ్లడం చూస్తే ఎంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తోంది. ఒక ప్రైవేటు వ్యక్తి లాభం కోసం ఆలోచిస్తారు తప్ప సేవ చేయాలని ఆలోచన వుండదు. అందువలన, ఉద్యోగ, కార్మిక, రిటైర్ అయిన కార్మికుల కుటుంబాలకు పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్‌ను పిపిపి పద్ధతిలో ప్రైవేటు వారికివ్వరాదని, దానికి బదులుగా నిరంతరం లాభాలతో నడుస్తున్న విశాఖ పోర్టు సొంత నిధులతోనే పోర్టు ఆసుపత్రిని మల్టీ–సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, స్పెషలిస్ట్ డాక్టర్లను, ల్యాబ్ మిషనరీలను, స్పెషలైజ్డ్ స్టాఫ్‌ను, నాణ్యమైన మందులను పోర్టు సొంత నిధులతోనే అభివృద్ధి చేసే చర్యలను చేపట్టాలి.

ఏఐటీయూసీ నాయకులు రమణ బాబు, హెచ్ఎంఎస్ నాయకులు కె.మంగయ్య నాయడు, సిఐటియు నాయకులు బి.జగన్, కె.సత్యనారయణ, బి.లక్ష్మణరావు, జె.సత్యనారయణ,వి రామలింగేశ్వర రావు, సి ఎఫ్ టి యు ఐ నాయకులు క్రిష్ణ, ఐ ఎన్ టి యు సి నాయకులు జి.చందు, బి ఎం ఎస్ నాయకులు బి. రవి, ఫెన్షన్స్ సంఘం నాయకులు బి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు అత్యవసరమైన ఐదు అంశాలపై

# దృష్టి సారించండి

మొదటి పేజీ తరువాయి...

సహకరించాలని కోరారు. మన జిల్లాలో ఉన్న మూడు ఐటీడీఎల పరిధిలో ఉన్న ప్రాజెక్ట్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యలను ముఖ్యంగా నీటి వనరులు నీటి సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు.

జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జె. సుభద్ర మాట్లాడుతూ ఆసుపత్రులలో డాక్టర్లను నియమించినప్పటికీ వారు ఉండటానికి ఇష్టపడటం లేదని, వారికి వసతి సౌకర్యాలు లేవని, అదనంగా కొత్త అంబులెన్సులను కేటాయిస్తే మృతదేహాలను వారి గ్రామాలకు తరలించడానికి వినియోగించాలని మంత్రి దృష్టికి తీసుకు రాగా మంత్రి స్పందిస్తూ 35 అంబులెన్సులు, వంద ఫీడర్ అంబులెన్సులు మంజూరు అయ్యాయన్నారు. స్థానికంగా ఉన్న డాక్టర్లను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేసారు.

అరకు ఎంపి డా. తనూజా రాణి, మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా బి పాజిటివ్ బ్లడ్ అవసరమైనప్పటికీ సరిపడినంత నిల్వలు లేవని, సికిల్ సెల్ అనీమియాలో దేశంలోనే రెండవ స్థానంలో ఉన్నామని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. సికిల్సెల్ అనీమియా వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి కార్డులు జారీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, వారికి అందించే ఐదు వేల రూపాయల ఫించన్ ను పదివేలకు పెంచడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం, రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీషాదేవి మంత్రి దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై మంత్రి స్పందిస్తూ త్వరలోనే అందరు ఎమ్ఎంలు జిల్లాకు వస్తారని స్పష్టం చేసారు. అదేవిధంగా ఇటీవల వరదలకు పాడైన 43 కిలోమీటర్ల సీలేరు రహదారి నిర్మాణానికి రూ.46 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర విజన్ 2047ను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏడాది 15 శాతం గ్రోత్ రేట్ ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని అమలు చేయాలని ఆదేశించారు. గ్రామాలలో తాగు నీరు సరఫరాకు అవసరమైన నీటి వనరులను గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ అమిత్ బర్దార్, సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు వి.అభిషేక్, కట్టా సింహాచలం, అపూర్వ భరత్, సబ్ కలెక్టర్లు సౌర్యమన్ పటేల్, కల్పశ్రీ, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో 'కూల్ జోన్' అధినేత ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి...

కార్యాలయం ఉంది. అదే ప్రాంతంలో మరో బడా మాల్ రావడంతో పోటీ పెరిగింది. దీంతో ఒత్తిడి పెరిగి శనివారం పీఎంపాలెంలోని ఓ హోటల్‌లో గది అద్దెకు తీసుకుని తన ఆవేదనంతా వీడియోలో రికార్డు చేసి బలవణ్మరణానికి పాల్పడ్డాడు. ఎంతకూ తలుపు తీయకపోవడంతో గది శుభ్రం చేసే బాయ్స్‌కు అనుమానం వచ్చి హోటల్ యాజమాన్యానికి చెప్పడంతో తలుపు విరగ్గొట్టి చూశారు. గదిలో ఉరి వేసుకొని ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## పవన్ సార్ మీరే చెప్పండి

తాను పవన్‌కు వీరాభిమానిని, ఆయనలాగే కష్టాలపడి పైకి వచ్చానని, యువతను అన్ని విధాలా ప్రోత్సహించే పవన్ కల్యాణ్ తనను అన్ని విధాలా ఇబ్బందులు పెట్టిన ఆ బడా వ్యాపారి బ్లాక్‌మనీ, భవనాలపై దృష్టి సారించాలంటూ వీడియోలో గణేష్ కోరాడు. తనను ఇబ్బంది పెట్టిన వైనాన్ని పూర్తిస్థాయిలో వివరించాడు. ప్రస్తుతం ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. 2011లో తాను వ్యాపారం ప్రారంభించానని, 2019నుంచి తనకు సదరు వ్యాపారి నుంచి వేధింపులు మొదలయ్యాయని, వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ కాస్ట్ టూ కాస్ట్ అంటూ సామగ్రి అమ్ముకుంటున్నారని, అవన్నీ ఆడిట్ చేయించాలని డిమాండ్ చేశాడు. 2013లో తాను పడిన ఇబ్బందుల్ని వివరించాడు.

## కుటుంబ సభ్యులతో..

మరో వీడియోలో అమ్మా సారీ అంటూ గణేష్ కన్నీరు పెట్టుకున్నాడు. సరిత, కీర్తన అనే పిల్లల్ని బాగా చదువుకోవాలని, తన భార్య విజయకూ జాగ్రత్తలు చెప్పాడు. తన అన్నయ్యను తన కుటుంబ బాధ్యతల్ని చూసుకోవాలని, చెల్లెల్ని జాగ్రత్తగా చూసుకోవాలని తన బావ భరత్‌ను కోరాడు. తనను నమ్ముకుని 100కుటుంబాలున్నా యంటూనే స్టాఫ్ అందరికీ క్షమాపణలు చెప్పాడు. సేల్స్ ట్యాక్స్, ఇన్కమ్ ట్యాక్స్ చెల్లింపు విషయంలో పవన్ కల్యాణ్ పలు సవరణలు చేయాలని కోరాడు. ముఖ్యంగా తాను అన్ని విధాలా చితికి పోవడానికి ఏపీలో 35శాతం వ్యాపారం విస్తరించిన ఆ బడా వ్యాపారే కారణమంటూ వీడియో రికార్డు చేసి కోవూరు గణేష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు ప్రస్తుతం ఆ వీడియోల్ని పరిశీలిస్తున్నారు. ఇదిలా ఉండగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి సెల్ఫీ వీడియో వెళ్లినట్లుగా సమాచారం.

# అమర్నాథ్ తస్మాత్ జాగ్రత్త

**జిల్లా టిడిపి అధ్యక్షుడు గండి బాబ్జి**



విశాఖపట్నం, నవంబరు 4 మనం న్యూస్: సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన పై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాటలను ఖండిస్తూ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడారు. సచివాలయంలో ఐటీ మంత్రి ఛాంబర్ లో నీరు కారుతుందని చెబుతున్న మాజీ మంత్రి ఎందుకు బాగుచేసుకోలేకపోయారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రులు సచివాలయంకు వెళ్ళారా అని ప్రశ్నించారు. స్టార్ హోటల్స్ లో సమావేశాలు నిర్వహించి ప్రజా ధనాన్ని వైసీపీ మంత్రులు వృధా చేశారు. ప్రజా ధనాన్ని ఖర్చు చేసి ఋషికొండ లో భవనాలు ఎందుకు కట్టారో ఎవరికి అర్ధం కావడం లేదు.

చంద్రబాబు ప్రజలు కోసం కట్టిన ప్రజా వేదికను జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్చేశారు. జగన్ 11 లక్షల కోట్లు అప్పులు చేశారు. అమర్నాథ్ మంత్రి గా ఉండి ఎన్ని పరిశ్రమలు తెచ్చారు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు విజయసాయిరెడ్డి ని వేసుకొని మరల ఉత్తరాంధ్ర లో పెత్తనం చేలాయించాలని చూస్తున్నారు.వైసీపీ ని వదిలి అనేక మంది బయటకు వస్తున్నారు. అమర్నాథ్ కు రాజకీయ భిక్ష పెట్టింది చంద్రబాబు నాయుడు. అమర్నాథ్ మంత్రిగా ఉన్న సమయంలో ఎంత దోచుకున్నారో అందరికి తెలుసు. మాజీ మంత్రి అమర్నాథ్ కు బెంగుళూరులో ఉన్న భవనాలు ద్వారా నెలకు కోటి రూపాయిలు అద్దె రూపంలో వస్తుంది అని చెప్పారు.అమర్నాథ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారు తస్మాత్ జాగ్రత్త అని అన్నారు రాష్ట్ర ప్రజలు వైసీపీ ని 11 సీట్లుకె పరిమితం చేసిన నాయకులకు బుద్ధి రావడం లేదు అని ఎద్దేవా చేశారు.జగన్ గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయం లో అనేక దొంగ జీఓ లు ఇచ్చారు వాటన్నిటినీ సీఎం చంద్రబాబు బయటకు తీస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ని విమర్శించే స్థాయి అమర్నాథ్ కు లేదు. వైసీపీ ప్రభుత్వ హయాంలో స్టీల్ ప్లాంట్ కోసం ఏమి చేశారు. విశాఖ ఉక్కు కోసం ఒక్కసారి అయిన కేంద్రం తో మాట్లాడారా అని ప్రశ్నించారు రైల్వే జోన్ కు భూమి ఇస్తే ఎందుకు కార్యాలయానికి శంకుస్థాపన చేయించలేకపోయారు. విశాఖ ఉక్కు పరిశ్రమ సమస్య పరిష్కరం చేయాలని సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు అని ఉద్ఘాటించారు. ఒకటివ తేదీకి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాము.

మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వైసీపీ ని వీడడానికి సిద్ధంగా ఉన్నారు ఆఖరికి ఆ పార్టీ లో జగన్ ఒక్కడే మిగిలిపోతాడు అని పేర్కొన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు గొలగాని వీరా రావు, వురుకూటి నారాయణ పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు



రాజవొమ్మంగి, నవంబర్ 4 మనం న్యూస్ : మండలం లోని శైవ క్షేత్రాలు సోమవారం తెల్లవారుజామునుండే హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులతో కిటకిట లాడాయి. కార్తీకమాసంలో తొలి సోమవారం కావడం విశేషం. ఓం నమః శివాయ అనే పంచాక్షరి నామం జపిస్తూ భక్తులు స్వామి అమ్మవారులను దర్శించుకున్నారు. ఆలయాల వద్ద తెల్లవారుజాము నుండే భక్తులు బారులు తీరారు. పురోహితులు అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందుచేశారు. రాజవొమ్మంగిలో శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, జడ్డంగి శ్రీ శ్రీ శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయం, కుంతీ దేవివాక, చీకుధార, తాళ్లపాలెంలో ఉన్న శివాలయం వద్ద భక్తులు వేకువజాము నుండే ఆ మహాదేవుని దర్శించుకున్నారు.

## జనావాస ప్రాంతంలో మద్యం దుకాణం వద్దంటూ గ్రామస్తులు నిరసన

రాజవొమ్మంగి, మనం న్యూస్: మండలం లోని రాజవొమ్మంగి పంచాయతీకి చెంది విద్యానగర్ లో మద్యం దుకాణం వద్దంటూ గత రెండు రోజుల నుండి గ్రామానికి చెందిన మహిళలు ఆందోళన చేపట్టారు. స్థానిక పి హెచ్ సి కి, బీసీ బాలుర వసతి గృహం కు సమీపంలో, ప్రాథమిక పాఠశాలకు అలానే నివాస గ్రహాలకు మధ్యలో మద్యం దుకాణం ఎలా ఏర్పాటు చేస్తారని మహిళలు ప్రశ్నించారు. గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం దుకాణం దక్కించుకుని నివాస గృహాలు మధ్యలో ఉన్న ఒకఇంటిలో దౌర్జన్యంగా లిక్కర్ షాప్ నిర్వహించేందుకు సత విధాల ప్రయత్నించడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు.ఆ పరిసరాలకు కి బ్రాందీషాపుకు సంభందించి ఎవరు రాకుండా రోడ్డు కడ్డుగా రాళు ఏర్పాటు చేసి, ఇంటి గేటుకు తాళం వేసి రోడ్డు పై ఆందోళ్లన చేపట్టారు. అంతకుముందే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మద్యం షాప్ ఏర్పాటు చేస్తే అసాంఘిక కార్యకరాలు జరుగుతాయని మహిళలు ఆవేదం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు గొల్లపూడి పెద్దిరాజు, స్థానిక పోలీసులు ఆందోళన చేస్తున్న మహిళలు వద్దకు వెళ్లారు. ప్రజలకు విరుద్దంగా మద్యం షాపులు ఏర్పాటు చేయడం జరగదని ఎస్ ఐ నరసింహ మూర్తి తెలిపారు. దీంతో మహిళలు ఆందోళన విరమించారు.





## నక్కపల్లిలో భక్తులతో హోరెత్తిన శివాలయాలు

నక్కపల్లి,నవంబరు 4, మనం న్యూస్: కార్తీక మాసం మొదటి సోమవారంసందర్భంగా నక్కపల్లి మండలంలోని పలుశివాలయాలు శివానామస్మరణ తో మారుమోగాయి. హరహరమహాదేవ శంభోశంకర అంటూ భక్తులు పరమశివుని స్మరిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. ఉపమాక లక్ష్మనేశ్వర స్వామి, వేంపాడు గొడిచర్ల ఆలయాలువద్ద ఉదయం నుండి భక్తులు బారులు తీరారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు కోసం ఆలయకమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. గొడిచర్ల శివాలయం వద్ద ఉద్దండపురం చెందిన భక్తుడు బొల్లం బాబ్జి ఆధ్వర్యంలో భారీ అన్నదాన సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.



## విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం

**కె.జి.బి.వి. వసతి గృహాన్ని ప్రారంభించిన గంటా**



విశాఖపట్నం, పద్మనాభం, నవంబర్ 4:బి విద్యారంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామంలో రూ.2 కోట్లతో నిర్మించిన కె.జి.వి.బి. వసతి గృహాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.జి.వి.బి. విద్యార్థినులు, సిబ్బందితో ఆయన మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం వింత పోకడలతో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. 2019లో టీడీపీ ప్రభుత్వ హయంలో శంకుస్థాపన చేసిన భవనాన్ని కూటమి ప్రభుత్వ హయాంలో తిరిగి తానే ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కె.జి.వి.బి.లో విద్యా, వసతి సౌకర్యాల గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పద్మనాభం మండలం టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరారావు, కాళ్ల నగేష్ కుమార్, లీలావతి, సత్యన్నారాయణ, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్, బీజేపీ భీమిలి ఇంచార్జీ కె.రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

**జనవరి నాటికి గుంతలు లేని రోడ్లు**

జనవరి నాటికి గుంతలు లేని రాష్ట్రం లక్ష్యంగా చేపట్టిన “గుంతలు లేని ఆంధ్రప్రదేశ్” పనులను నాణ్యతతో రాజీ పడకుండా వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. పద్మనాభం గ్రామంలో గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రోడ్లను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ఆర్థిక ఇబ్బందులున్నా మౌలిక సదుపాయాలు కల్పనకు సమ ప్రాధాన్యం ఇస్తున్నామని, అందులో భాగంగానే రాష్ట్రంలో గుంతలు పూడ్చుడానికి రూ.860 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.



## కార్తీక సోమవారంతో భక్తులతో నిండిన శివాలయాలు

**చంద్రయ్య పేటలో శ్రీ భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి దేవాలయంలో భారీ అన్న సమర్పణ.**



కే కోటపాడు, నవంబర్ 4, ( న్యూస్): కార్తీక మాసం తొలి సోమవారం మండలంలోని పలు శివాలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని చంద్రయ్యపేటలో భక్తులు ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. భారీగా అన్న సమర్పణ కార్యక్రమం జరిపారు. గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే మేడిచర్ల కే.కోటపాడు ఏ. కోడూరు, ఆనందపురం, చౌడువాడ, ఆర్లి గ్రామాల్లో శివాలయాలు ఉన్నాయి. కే కోటపాడు మంచినీటి కోనేరు వద్ద కూడా పురాతన శివాలయం ఉంది. ఈ శివాలయాల్లో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మహిళలు తొలి కార్తిక సోమవారం పూజలు నిర్వహించారు. నాగుల చవితి సందర్భంగా కె కోటపాడు మండల కేంద్రంలో మంగళవారం పలు సంస్కృతి కార్యక్రమాలు స్టేజి వేషాలు బాణసంచా వెలుగులు కోలాటాలతో గౌరీ పరమేశ్వరుల ఉత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.

## దూసరపాము పంచాయితీలో టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

రాజవొమ్మంగి, నవంబర్ 4 :మనం న్యూస్ రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము పంచాయితీలో సోమవారం మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ అధ్యక్షతన టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో కేశవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలపై కార్యకర్తలకు వివరించారు ఈ కార్యక్రమంలో దూసరపాము ఎంపీటీసీ నల్లా సత్తిబాబు,యూనిట్ ఇంఛార్జి పార్టీ ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాస్,బూత్ ఇంఛార్జి కొసిరెడ్డి రామకృష్ణ,జోకా పెద్దకాపు,శివ,విల్లా రామిరెడ్డి, కామరాజు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# దోడిపుట్టులో గ్రామంలో గిరిజన కూరగాయల ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు

**టెండర్ల ద్వారానే పాఠశాలలు,కళాశాలలకు కూరగాయలు సరఫరా చేయాలి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను**



ముంచంగిపుట్టు నవంబర్ 04(మనం న్యూస్): గిరిజన ప్రాంతంలో కూరగాయలు పండించే దోడిపుట్టు గిరిజన రైతులకు టెండర్ల ద్వారానే పాఠశాలలు కళాశాలలకు కూరగాయలు పంపిణీ చేసే అవకాశం కల్పించాలని, దానిలో భాగంగా గిరిజన కూరగాయల ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసినట్లు గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను అన్నారు. మండలంలో గల దోడిపుట్టు గ్రామంలో సోమవారం గిరిజన సంఘం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను మాట్లాడుతూ.. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి హరి నారాయన్ హయంలో టెండర్ల ద్వారా గిరిజన ప్రాంతంలో గల పాఠశాలలు, కళాశాలలా వసతి గృహాలలో కూరగాయలు, ఆకుకూరలు పంపిణీ చేసేవారని, తదుపరి కాలంలో టెండర్లు రద్దు చేశారన్నారు. టెండర్లు రద్దు అయినప్పటికీ వారి ద్వారా మాత్రమే పాఠశాలలు, కళాశాలలా వసతి గృహాలకు కూరగాయలు సరఫరా జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో కూరగాయలు సాగు చేసి పాఠశాలలకు, కళాశాలలకు పంపిణీ చేసే గిరిజన రైతులతో ప్రత్యేకంగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. గిరిజన కూరగాయల ఉత్పత్తి దారుల ఉత్పత్తి సంఘాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయుటకు గిరిజన సంఘం సహకరిస్తుందన్నారు. వీరి ద్వారానే కూరగాయలు, ఆకుకూరలు గిరిజన ప్రాంతంలో గల 11 మండలాలో అన్ని ఆశ్రమ వసతి గృహాలలో, కళాశాలలో సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ కు, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వారికి కోరుతున్నామన్నారు. "గిరిజన కూరగాయలు ఉత్పత్తిదారుల సంఘం" సమావేశం ఏర్పాటు చేసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షునిగా కిల్లో లక్ష్మణరావు, ఉపాధ్యక్షులుగా కిముడు ఉర్దేవ్, కార్యదర్శిగా కిల్లో సైబన్ తో పాటు పదిమంది సభ్యుల కమిటీ ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. దోడిపుట్టు కూరగాయల సరఫరా చేయు ఉత్పత్తి దారులకు ప్రభుత్వం గుర్తించి టెండర్లు ఏర్పాటు చేసి, వారి ద్వారానే కూరగాయలు సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని, వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీ లోన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, పాంగి భీమరాజు, కొర్ర డోమ్రు, కిల్లో ముకుంద, కిల్లో టోక్కుడోర్, కిల్లో పరమేష్, కిల్లో గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ మార్కెటింగ్‌పై రైతులకు అవగాహన



ముంచంగిపుట్టు నవంబర్ 04(మనం న్యూస్): మండలంలో గల జర్జుల, పనసపుట్టు పంచాయతీల పరిధిలో గల పెద్దతమింగుల, గిద్దులపుట్టు గ్రామాల కాఫీ రైతులకు కాఫీ మార్కెటింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కాఫీ డిపార్ట్మెంట్ మండల ఏఈఓ శ్రీరాములు, ఎఫ్ సి కొండలరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పక్వానికి వచ్చిన కాఫీ పండ్లను మాత్రమే సేకరించి మిల్లు ఆడించీ డ్రాయింగ్ యార్డ్ లో గాని టార్పలిన్ లో గాని పది రోజులు ఆరబెట్టి జిసిసి లో విక్రయిస్తే అధిక ధర రైతులకు లభిస్తుందన్నారు. చెర్రీ కాఫీ 150 రూ.. మంచి కాఫీ పళ్ళు అయితే 44 రూపాయలతో జిసిసి కొనుగోలు చేస్తుందన్నారు. దళారుల మాయమాటలకు లోబడి బయట వ్యక్తులకు విక్రయించవద్దని, జిసిసిలో విక్రయించి అధిక లాభాలు పొందాలని కాఫీ రైతులకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి సిబ్బంది ఏ హనుమంతరావు, మొస్య రామమూర్తి, కాఫీ లైజెన్ వర్కర్స్ వి నర్సింగ్, కే గణేశ్వరరావు, తిరుపతి, శ్రీనివాసరెడ్డి, వి రామచందర్, హరికృష్ణ, యుగంధర్, రామమూర్తి, చందు, లైకోన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి తరలింపుకు అడ్డుకట్టు వేయండి ।అధికారులకు ఫిర్యాదు

(నక్కపల్లి , నవంబర్ 4 మనం న్యూస్: మా గ్రామంలో నీటి నిల్వలు దెబ్బతింటున్నాయని తక్షణమే అక్రమ కొళాయిల ద్వారా ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని ఆ నీటి నిల్వలను కాపాడాలని కోరుతూ ఆ గ్రామస్తులు మండలంలోని తాసిల్దార్, ఎండిఓ, ఎలక్ట్రికల్ ఏఈ లకు వేరువేరు వినతి పత్రాలను సోమవారం అందజేశారు. సర్పంచ్ పళ్ళ నాగరత్నం ,భర్త చిన్నబ్బాయి తో పాటు మాజీ సర్పంచ్ ఎంకన్న తో పాటు పలువురు గ్రామస్తులు మండల స్థాయి అధికారులు కలిశారు. ఈ మేరకు నక్కపల్లి మండలం ఎన్. నర్సాపురం గ్రామానికి చెందిన గట్టెం గణేష్ అనే వ్యక్తి తన భూమిలో మోటారు బోరుబావి వేయించి దాని ద్వారా వస్తున్న నీటిని మా గ్రామానికి సమీపంలో గల హెటిరోడ్రగ్స్ మందుల కంపెనీ ఉద్యోగులు ఉంటున్న కంపెనీ ప్రక్కనే రాజయ్య పేట వెళ్ళే దారిలో గల హాస్టల్ కు నెలకు లక్షా ఇరవై వేలు రూపాయలకు పైగా నీటిని తరలిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా 2016 సంవత్సరం నుండి అండర్ గ్రౌండ్ పైపులైన్ ద్వారా సరఫరా చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారని దీనివల్ల గ్రామంలో ఉన్న బోర్లు నీటి నిల్వలు లేకుండా పోతున్నాయని అధికారులు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నీరు సరఫరా చేయడానికి ఉపయోగించే బోరుబావి ని గతంలో ప్రభుత్వం జలసిరి పథకం ద్వారా వ్యవసాయం కొరకు మంజూరు చేసిందని అటువంటిది ప్రస్తుతం వ్యాపారం చేసుకుంటున్నారని ఎండిఓ తెందుకూరు సీతారామరాజు, ఎలక్ట్రికల్ ఏఈ కృష్ణ, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి లకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు, అంతే కాకుండా ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్ పథకం ద్వారా విద్యుత్ ను 2014 సంవత్సరం లో ప్రభుత్వం సబ్సిడీ పై ఇచ్చిన సోలార్ ను తన స్వంత ప్రయోజనాలు కొరకు వాడుకుంటున్నారని అన్నారు. దీని ద్వారా హెటిరోడ్రగ్స్ మందుల కంపెనీ వద్ద లక్షల రూపాయలు తీసుకుని ప్రభుత్వం ద్వారా రాయితీ లు పొంది వాటిని దుర్వినియోగం చేస్తున్నారని తక్షణమే విచారణ జరిపించి ఆ నీటి సరఫరాను నిలుపుదల చేయాలని ఆ వినతిపత్రం లో కోరారు.



వెంటనే దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమంగా హెటిరోడ్రగ్స్ కంపెనీ కి నీరు ను అమ్ముతున్న దానిపైన, ప్రభుత్వం ద్వారా రాయితీలు పొందుతూ వాటిని దుర్వినియోగం చేస్తున్న దానిపైన గట్టెం గణేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ నీటి వ్యాపారాన్ని, అక్రమంగా ప్రభుత్వం ద్వారా ఉచితంగా విద్యుత్ పొందుతూ దానిని దుర్వినియోగం చేస్తున్న దానిని వెంటనే అరికట్టాలని కోరారు. స్పందించిన అధికారులు విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వీరితోపాటు మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు లోడగల చందర్రావు ఉన్నారు.

# ప్రశాంత ఎన్నికకు అన్ని పార్టీలు సహకరించాలి

**పార్టీలు, అభ్యర్థులు ప్రవర్తన నియమావళిని పాటించాలి**

**ఎన్నికల నియమావళి అమలుపై నిఘాకు ఎనిమిది బృందాలు ఏర్పాటు**

**స్థానిక సంస్థల ఉప ఎన్నికకు ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల**

**జిల్లాలో 727 మంది ఓటర్లు - 8వ తేదీ వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ**

**ఉప ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్**

**విజయనగరం, పార్వతీపురంలో రెండు పోలింగ్ కేంద్రాలు**

**అఖిలపక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడి**



విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో విజయనగరం, నవంబరు 04 మనం న్యూస్ : ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించడం ద్వారా శాసనమండలి స్థానిక సంస్థల నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ఎన్నికలో పోటీచేసే అభ్యర్థులు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.బి.ఆర్.అంబేద్కర్ రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. శాసనమండలి ఉప ఎన్నికకు ప్రకటన వెలువడిన నవంబరు 1వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే డిసెంబరు 2వ తేదీ వరకు జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వుంటుందన్నారు. సాధారణ ఎన్నికలకు వర్తించే ప్రవర్తన నియమావళి ఈ ఎన్నికకు కూడా వర్తిస్తుందన్నారు. జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎస్.సేతుమాధవన్ తో కలసి జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో శాసనమండలి స్థానిక సంస్థల ఉప ఎన్నికల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను తెలిపారు. ఎన్నికల నియమావళి అమలుపై పర్యవేక్షణ, నిఘాకు ఎనిమిది బృందాలను నియమించామని కలెక్టర్ చెప్పారు. మరో ఎనిమిది వీడియోగ్రఫీ బృందాలను కూడా నియమించామన్నారు.

### ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

శాసన మండలి ఉప ఎన్నికకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను నవంబరు 2వ తేదీన ప్రచురించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 727 మంది ఓటర్లు వున్నారని, వీరిలో పార్వతీపురంలో 325 మంది వుండగా ఇందులో పురుషులు 132, మహిళలు 193 వున్నట్టు తెలిపారు. విజయనగరం జిల్లాలో మొత్తం 402 మంది ఓటర్లు వుండగా వీరిలో 239 మంది మహిళా ఓటర్లు, 163 పురుష ఓటర్లు వున్నట్టు పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు ముసాయిదా జాబితాపై తమ క్లెయిమ్‌లు, అభ్యంతరాలను 8వ తేదీలోగా తెలియజేయవచ్చన్నారు. అభ్యంతరాలపై పరిశీలన జరిపిన మీదట నవంబరు 10న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తామన్నారు.

### నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ - రిటర్నింగ్ అధికారి విజయనగరం జె.సి.

శాసనమండలి స్థానిక సంస్థల ఉప ఎన్నిక నిర్వహణకు సంబంధించి సోమవారం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. నేటి ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లు స్వీకరణ ప్రారంభమయ్యిందన్నారు. ప్రతిరోజు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు. నవంబరు 11న మధ్యాహ్నం వరకు నామినేషన్లు స్వీకరిస్తారని, 12న నామినేషన్ల స్క్రూటినీ వుంటుందని, 14న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం వుందన్నారు.

శాసన మండలి ఉప ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం పార్వతీపురం, విజయనగరం ఆర్.డి.ఓ. కార్యాలయాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు కలెక్టర్ తెలిపారు. నవంబరు 28న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఓట్లలెక్కింపు డిసెంబరు 1వ తేదీ ఉదయం 8 గంటల నుంచి జరుగుతుందన్నారు. డిసెంబరు 2 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందన్నారు.

ఈ ఉప ఎన్నిక నిర్వహణకు జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని, విజయనగరం, పార్వతీపురం జిల్లా రెవిన్యూ అధికారులు ఏ.ఆర్.ఓ.లుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఎస్.శ్రీనివాసమూర్తి, డి.ఎస్.పి. శ్రీనివాసరావు, టిడిపి ప్రతినిధి ఐ.వి.పి.రాజు, బి.ఎస్.పి. ప్రతినిధి సోములు, వై.ఎస్.ఆర్.సి.పి., కాంగ్రెస్ తదితర పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### 38 వార్డ్ లో సిసి రోడ్ల శంకుస్థాపన

విశాఖపట్నం, నవంబర్ 4 మనం న్యూస్: విశాఖ జీవీఎంసీ పరిధి 38వ వార్డు లో విశ్వబ్రాహ్మణ ఫంక్షన్ హాల్ మొదటి అంతస్తు నిర్మాణం కొరకు 48.68 లక్షలు కేటాయించి సంబంధిత పనులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ సోమవారం శంకుస్థాపన చేశారు, చిన్నమ్మ వీధి, పప్పుల వీధిలో రూ 18 లక్షల తో సీసీ రోడ్లు



అభివృద్ధి కొరకు శంకుస్థాపన చేశారు. దక్షిణ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు 38 వార్డ్ లో సుమారు 67 లక్షల రూపాయల తో చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి వార్డులోను అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని అన్నారు. ఓల్డ్ సిటీ ని గ్రీన్ సిటీ గా, గోల్డ్ సిటీ గా చేస్తామని అన్నారు. వార్డులో పర్యటిస్తున్న సమయంలో దృష్టికి వచ్చిన ప్రతి పరిష్కరిస్తానని ప్రజలందరూ హామీ ఇచ్చారు కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి నరసింహ చారి కమిషనర్ మల్లయ్య నాయుడు మాజీ కార్పొరేటర్లు టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు నూతన ఎస్సైగా జె రామకృష్ణ పదవి బాధ్యతలు స్వీకరణ

ముంచంగిపుట్టు అక్టోబర్ 05 (మనం న్యూస్) : అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల నూతన ఎస్సైగా జె రామకృష్ణ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా జికె వీధి మండలం సీలేరు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించి అల్లూరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బదిలీపై ముంచంగిపుట్టు రావడం జరిగిందని అన్నారు. మండలంలో ఉన్న 23 పంచాయతీల ప్రజలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే చట్టపరంగా చర్యలు తప్పవని, చట్టం నుంచి తప్పించుకోవచ్చు అని చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే తమ దగ్గర ఉన్న సమాచారంతో క్రిమినల్ కేసులు సైతం నమోదు చేస్తామని ఆయన తెలిపారు. లా అండ్ ఆర్డర్ పరంగా ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చని ఆయన కోరారు. ప్రజలకు ఎల్లవేళలా పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపతిరావు, హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## కార్తీక సోమవారంతో భక్తులతో నిండిన శివాలయాలు

కే కోటపాడు, నవంబర్ 4 : కార్తీక మాసం తొలి సోమవారం మండలంలోని పలు శివాలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని మేడిచర్ల కే.కోటపాడు ఏ కోడూరు ఆనందపురం చంద్రయ్యపేట చౌడువాడ ఆర్లి గ్రామాల్లో శివాలయాలు ఉన్నాయి. కే కోటపాడు మంచినీటి కోనేరు వద్ద కూడా పురాతన శివాలయం ఉంది. ఈ శివాలయాల్లో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మహిళలు తొలి కార్తిక సోమవారం పూజలు నిర్వహించారు. నాగోల్ చవితి సందర్భంగా కె కోటపాడు మండల కేంద్రంలో మంగళవారం పలు సంస్కృతి కార్యక్రమాలు స్టేజి వేషాలు బాణసంచా వెలుగులు కోలాటాలతో గౌరీ పరమేశ్వరుల ఉత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.

## గ్రామాలలో ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు

నక్కపల్లి నవంబర్ 4 మనం న్యూస్: మండలంలోని గ్రామాల్లోని టిడిపి సభ్యత్వ నమోదు ముమ్మరంగా చేస్తున్నారు. సోమవారం నాడు వేంపాడు క్లస్టర్ లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలని పండుగలాగా జరపాలని ఉత్సాహంగా ఉన్న వారిని తెలుగుదేశంలో సభ్యత్వాలు తీసుకునేలా చేయాలని కోరారు. అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి మండలాన్ని రాష్ట్రంలో నెంబర్వన్ గా నిలవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గింజల లక్ష్మణరావు,యూనిట్ ఇంచార్జ్ అయినంపూడి అప్పలరాజు, గింజల గింజల శ్రీను,ఎరిపిల్లి అప్పలరాజు విక్కి గంగరాజు పిక్కి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ దీపాలను ప్రారంభించిన నగర మేయర్

విశాఖపట్నం నవంబర్ 4: మనం న్యూస్: నగరంలో పూర్తిస్థాయిలో విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు చేపడుతున్నట్లు నగర మేయర్ గొలగానిహరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె సుమారు 20 లక్షల వ్యయంతో మూడవ జోన్ పరిధిలోని కరాసి బేకరీ నుండి ఎంజి సిహెచ్ వరకు విద్యుత్ దీపాలను ను తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు , కార్పొరేటర్ గొలగాని మంగ వేణి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో పూర్తిస్థాయిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారులతో పాటు వీధులలో కూడా పూర్తిస్థాయిలో విద్యుత్ వెలుగులు వెలిగేలా చర్యలు చేపట్టామని తెలిపారు. నేడు కరాసి బేకరీ నుండి ఎంజి సిహెచ్ వరకు జీవీఎంసీ నిధులతో విద్యుత్తు దీపాలను రూ 19. 91 లక్షల వ్యయంతో ప్రారంభించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టాభి, పోలా రావు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దూసరపాము పంచాయితీలో టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

రాజవొమ్మంగి, నవంబర్ 4:మనం న్యూస్ రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము పంచాయితీలో సోమవారం మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ అధ్యక్షతన టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో కేశవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలపై కార్యకర్తలకు వివరించారు ఈ కార్యక్రమంలో దూసరపాము ఎంపీటీసీ నల్లా సత్తిబాబు,యూనిట్ ఇంఛార్జి పార్టీ ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాస్,బూత్ ఇంఛార్జి కొసిరెడ్డి రామకృష్ణ,జోకా పెద్దకాపు,శివ,విల్లా రామిరెడ్డి,కామరాజు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న హోంమంత్రి వంగలపూడి అనిత

**టీటీడీ ఈవో శ్యామలరావుతో హోంమంత్రి సమావేశం. నక్కపల్లిలోని ఉపమాక శ్రీకల్కి వేంకటేశ్వరస్వామి ఆలయాభివృద్ధిపై చర్చ.**



నక్కపల్లి, నవంబర్ ,04 మనం న్యూస్. శ్రీవేంకటేశ్వరస్వామిని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఆలయంలోకి వెళ్లిన హోంమంత్రికి టిటిడి అధికారులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వదించారు. టీటీడీ అధికారులు శేష వస్త్రం కప్పి స్వామివారి తీర్థ ప్రసాదాలను హోం మంత్రి కి అందజేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని శ్రీవారిని కోరుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు.

**టీటీడి ఈవోని కలిసి ఉపమాక శ్రీకల్కి వేంకటేశ్వరస్వామి ఆలయాభివృద్ధిపై చర్చ**

శ్రీవారి దర్శనం అనంతరం హోంమంత్రి వంగలపూడి అనిత టీటీడీ ఈవో శ్యామలరావుతో సమావేశమయ్యారు. పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కల్కి వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిపై హోంమంత్రి చర్చించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 18-11-2015న టీటీడీలో భాగస్వామ్యమైన ఈ ఆలయానికి సంబంధించి స్వామివారి గర్భగుడి, మూలవిరాట్ ను పునరుద్ధరించాలని కోరారు. ప్రాచీన పుణ్యక్షేత్రమే కాకుండా దశావతారాలలో చివరిదశైన శ్రీ కల్కి వేంకటేశ్వరస్వామిగా దర్శనమిచ్చే ఆలయాలలో ఇదే ఏకైక క్షేత్రమని హోంమంత్రి ఆలయ చరిత్రను, ప్రాశస్త్యాన్ని వివరించారు. ముఖమండపం, ఆస్థాన మండపం, రాజగోపురం, నడకదారి, మెట్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే గరుడాద్రి పర్వతంగా పిలిచే కొండ కింద భాగంలోని నారద మహాముని చేతులమీదుగా ప్రతిష్ఠించిన వేణుగోపాల స్వామి ఆలయంలో కొత్తగా మూడు రాజగోపురాలను ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ షెడ్డు, కళ్యాణమండపం, రోడ్ల విస్తరణ, అన్నదాన భవనం,గోశాల నిర్వహణ, గోవుల పోషణ, పుష్కరిణిగా భావించే బంధుర సరస్సు, డార్మెటరీ, విశ్రాంతి గదులు,మంచినీటి వసతి, కేశఖండనశాల, పోటు నిర్మాణాలు చేపట్టి శ్రీవారి పారాయణదారులను నియమించి శ్రీకల్కి వేంకటేశుని పురాతన ఆలయానికి పున: వైభవం తీసుకురావాలని హోంమంత్రి అనిత టీటీడీ ఈవో శ్యామలరావుని కోరారు.

# పాలవాగుపై బ్రిడ్జి నిర్మాణం జరగాలి

**సిపిఎం డిమాండ్**

చింతూరు మనం న్యూస్ నవంబర్ 4: చింతూరు మండలంలోని చిడుమూరు%-%బురకనకోట మార్గంలో పాలవాగుపై బ్రిడ్జి నిర్మాణం అవసరమని సిపిఎం మండల కార్యదర్శి సిసం సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సిపిఎం గ్రామ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, ఇక్కడి ప్రజల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసినా, పల్లెప్రాంతంలో మౌలిక వసతుల ఏర్పాటులో విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేయకూడదని, ముఖ్యంగా పాలవాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన కోరారు. భద్రాచలం రోడ్డుకు అనుసంధానించే బీటీ రహదారిపై ఒక స్థిరమైన వంతెన ఏర్పాటు చేయడాన్ని ఆయన ముఖ్యంగా ప్రస్తావించారు. వరదల





సమయంలో ఇది ధ్వంసమవుతున్నందున, రాత్రి సమయాల్లో ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గ్రామానికి కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో, సిపిఎం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా గుర్రం పిడకయ్యను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు ముర్రం రంగమ్మ, మాజీ సర్పంచ్ మడకం శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న మండల సర్వసభ్య సమావేశము

నక్కపల్లి నవంబర్ 4 మనం న్యూస్: ఈ ఎనిమిదో తేదీ శుక్రవారం నాడు నక్కపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించబడినని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరి సీతారామరాజు అన్నారు. మంగళవారం మండల పరిషత్



కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని, అన్ని శాఖల అధికారులు హాజరవుతారని తెలియజేశారు.